తిరుమలకు చంద్రబాబు కుటుంబం

- నేడు శ్రీవారి దర్శనం

ప్రజాశక్తి- తిరుమల

ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం నారా చంద్రబాబునాయుడు కుటుంబంతో సహా తిరుమల శ్రీవారిని దర్శనానికి బుధవారం రాత్రి విచ్చేశారు. భార్య భువనేశ్వరి, కొడుకు నారా లోకేష్, కోడలు బ్రహ్మణి, మనవడు దేవాన్ష్‌తోపాటు నందమూరి బాలకృష్ణ కుటుంబ సభ్యులు వీరితోపాటు ఉన్నారు. టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి సెలవులో ఉన్నందున టిటిడి జెఇఒ వీరబ్రహ్మం వీరికి తిరుమలలో ఘనస్వాగతం పలికారు. గాయత్రి నిలయంలో చంద్రబాబు కుటుంబం రాత్రి బస చేసింది. గురువారం ఉదయం 7.15 గంటలకు కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకోనుంది. అనంతరం తిరిగి రాజధాని అమరావతికి చంద్రబాబు చేరుకుంటారు.

సిపిఐ (ఎంఎల్) నాయకులు రాధక్క కన్నుమూత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పటల్

సిపిఐ (ఎంఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ సభ్యురాలు రాధక్క (86) ఈ నెల 11న హైదరాబాదులో ఆమె స్వగృహంలో గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. సిపిఐ (ఎంఎల్) ఉమ్మడి రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఆనంద్ ఒక ప్రకటనలో ఆమె మృతికి సంతాపాన్ని ప్రకటించారు. రాధక్క మరణం పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. రాధక్క కాకినాడ పాలిటెక్నిక్ కళాశాలలో చదివే క్రమంలో నాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి విభాగంలో చురుగ్గా పాల్గొనే వారని, 1969లో పార్టీలో సిద్ధాంత విభాగాల నేపథ్యంలో సిపిఐ (ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి నాయకత్వంలో అడవి ఉద్యమంలో ఆయన అనుచరులుగా పాల్గొన్నారని తెలిపారు. కాలక్రమంలో వారిరువు జీవితంలోనూ భాగస్వాములు అయ్యారని వివరించారు. గురువారం రాధక్క అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు.

రాజధాని అమరావతిలో సంబరాలు

- తుళ్లూరులో రైతు దీక్షా శిబిరంలో మహిళా రైతుల నృత్యాలు

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

రాజధాని అమరావతిలో సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం సందర్భంగా బుధవారం రాజధాని తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో రైతులు, ప్రధానంగా మహిళలు జై చంద్రబాబు అంటూ నృత్యాలు చేశారు. రైతులు, మహిళలు ఆకుపచ్చని కండువాలు చేతితో తిప్పుతూ, పసుపు జల్లుకున్నారు. స్వీట్లు పంచుకున్నారు. రాజధాని అమరావతి అంశం జీవన్మరణ సమస్యగా ఉన్న ఈ సమయంలో ఎన్నికల ఫలితాలు ఏ విధంగా ఉంటాయోనన్న ఆందోళనతో సతమతమైన రైతులకు కూటమి గెలుపు అంతులేని సంతోషాన్నిచ్చింది. రాజధానిలో అభివృద్ధి పనులు మొదలు కావడం, రాష్ట్ర రాజధాని అమరావతేనని సిఎం చంద్రబాబు మంగళవారం స్పష్టంగా ప్రకటన చేయడం, మరుసటి రోజు ప్రమాణ స్వీకారం చేయడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. యువకులతో పాటు వృద్ధులు సైతం సంబరాలలో పాల్గొన్నారు. రాజధానిలోని రైతు దీక్షా శిబిరాలలో బుల్లి తెర ఏర్పాటు చేసుకొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు.

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు రైతు దీక్షా శిబిరం వద్ద నృత్యాలు చేస్తున్న మహిళా రైతులు

ప్రమాణస్వీకారోత్సవ వేదికపై ఆశీనులైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సిజెఐ ఎన్‌వి రమణ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డా, గడ్కరీ, రామ్మోహననాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తదితరులు

తరలి వచ్చిన అతిరథ మహారథులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిరథ మహారథులు తరలివచ్చారు. విజయవాడ సమీపంలోని కేసరపల్లి ఐటి సెజ్ వద్ద ఏర్పాటు చేసిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ప్రముఖ రాజకీయ నాయకులతో పాటు పారిశ్రామికవేత్తలు, సినీనటులు, విదేశీ ప్రతినిధులు, చంద్రబాబు కుటుంబ సభ్యులతో పాటు టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ఉదయం 10:55కు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి చంద్రబాబు, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, కృష్ణా జిల్లా కలెక్టరు డికె బాలాజి ఘనస్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం నుండి ప్రమాణస్వీకార వేదిక అయిన కేసరపల్లిలోని ఐటిపార్క్‌కు మోడీ, చంద్రబాబు కలిసి వచ్చారు. అలాగే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ, బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జెపి నడ్డా, కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాందాస్ అథవాలే, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, చిరాగ్ పాశ్వాన్, అనుప్రియా పటేల్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప, సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్‌వి రమణ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ గవర్నర్ తమిళసై హాజరయ్యారు. సినీనటులు చిరంజీవి, రజినీకాంత్ సతీసమేతంగా హాజరయ్యారు. అలాగే రామ్‌చరణ్, శివాజీ, నారా రోహిత్, బోయపాటి శ్రీనివాస్, నిఖిల్, నిర్మాతలు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, నాగవంశీ, పారిశ్రామికవేత్తలు గౌతం అదానీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి, నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, సింగపూర్, ఆస్ట్రేలియా, కొరియా, జపాన్, బ్రిటన్, ఫ్రాన్స్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, అమెరికా, ఇరాన్, శ్రీలంక దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. గత ఐదేళ్ల కాలంలో పోలీసు కేసులు, అధికార పార్టీ వేధింపులతో తీవ్ర ఇబ్బందులకు గురైన బాధితులను కూడా ప్రమాణస్వీకారానికి ఆహ్వానించారు. చంద్రబాబు, మంత్రుల ప్రమాణస్వీకారం అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నరు అబ్దుల్ నజీర్‌తో కలిసి అందరూ గ్రూప్ ఫొటో తీసుకున్నారు.

చంద్రబాబుకు షర్మిల శుభాకాంక్షలు

- ప్రజారంజక పాలన అందించాలని ఆకాంక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల శుభాకాంక్షలు తెలియజేశారు. చారిత్రాత్మకమైన మెజారిటీతో మిమ్మల్ని (టిడిపి కూటమి)ని అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజల ఆశయాలకు, నమ్మకాలకు అనుగుణంగా, రాష్ట్ర అవసరాలను, కఠిన సవాళ్లను దృష్టిలో పెట్టుకుని, సంక్షేమం, అభివృద్ధి, శాంతిభద్రతలను మిళితం చేసి ఇకపై ప్రజారంజక పాలన అందిస్తారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. 'గడిచిన ఐదేళ్లలో జరిగిన విశృంఖల పాలన, దాని వల్ల అన్ని విధాలుగా నాశనమైన రాష్ట్రాన్ని మళ్లీ గాడిలోపెట్టి ముందుకు తీసుకెళతారని ప్రజలు మీకు ఈ తీర్పు ఇచ్చారు. దానికనుగుణంగా నడుచుకుని, వైఎస్సార్ విగ్రహాలపై దాడులు, ప్రతిపక్షాలపై ప్రతీకార చర్యలు ఇకపై జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము' అని షర్మిల పేర్కొన్నారు. కాగా, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్‌కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రాభివృద్ధిలో, ప్రజారంజక సర్కారు పాలన చూడటంలో ప్రత్యేక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

చిరంజీవి,పవన్‌తో కలిసి అభివాదం చేస్తున్న ప్రధాని మోడి

మెగా బ్రదర్స్‌తో ప్రధాని

- హోరెత్తిన సభా ప్రాంగణం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవంలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. ఒకవైపు పద్మవిభూషన్ చిరంజీవి, మరోవైపు పవన్‌కల్యాణ్ మధ్యలో ప్రధాని మోడీ నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. దీంతో సభా ప్రాంగణమంతా మెగాస్టార్.. పవర్‌స్టార్.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రధాని మోడీ.. తమిళ్ సూపర్‌స్టార్ రజినీకాంత్, నందమూరి బాలకృష్ణతో కరచాలనం చేశారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా విదేశీ ప్రతినిధులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో విదేశీ ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, జెపి నడ్డాతోపాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులతో సింగపూర్, అమెరికా, జపాన్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ దేశాల కాన్సులేట్ ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. హాజరైన వారిలో మిస్టర్ ఎడ్గార్ పాంగ్ (సింగపూర్ కాన్సుల్ జనరల్, చెన్నై, సిలైజకీ (ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్), చాంగ్ న్యున్ కిమ్ (రిపబ్లిక్ ఆఫ్ కొరియాకాన్సుల్ జనరల్, చెన్నై), టకహషి మునియో (జపాన్ కాన్సుల్ జనరల్, చెన్నై), గారెవన్ విన్ ఒవెన్ (బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనరు, హైదరాబాద్), థియర్రీ బెర్త్‌లాట్ (ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్, బెంగళూరు), మహ్మద్ ఆరిఫుర్ రెహమాన్ (బంగ్లాదేశ్ డిప్యూటీ కాన్సుల్ జనరల్, చెన్నై), ఈవౌట్ డి వాట్ (కాన్సులేట్ జనరల్ ఆఫ్ నెదర్లాండ్స్) జెన్సిర్ ఆడ్రియానా లార్సన్ (యుఎస్ కాన్సుల్ జనరల్, హైదరాబాద్), సెంథిల్ తొండమాన్ (గవర్నర్, ఈస్ట్రన్ ప్రావిన్స్, శ్రీలంక), ఇవోట్ డెవిత్ (నెదర్లాండ్స్ కాన్సుల్ జనరల్, ముంబయి) హాజరయ్యారు.

మెజెంటా మొబిలిటీకి టాటా ఏస్ ఇవి వాహనాలు

ముంబయి : దేశంలోనే అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్‌తో ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ మెజెంటా మొబిలిటీ కీలక భాగస్వామ్యం కుదర్చుకుంది. ఇందులో భాగంగా 100 యూనిట్ల టాటా ఎస్ ఇవిలను మెజెంటా తీసుకోనుంది. ఇందులో 60 యూనిట్ల ఏస్ ఇవి సహా ఏస్ ఇవి 1000 వాహనాలు ఉన్నాయి. టాటా ఏస్ ఇవిలో 500 యూనిట్ల కొనుగోలుకు ఇరు సంస్థల మధ్య గతేడాది అక్టోబర్‌లో ఒప్పందం కుదిరింది. టాటా మోటార్స్‌తో తమ సహకారాన్ని మరింత పెంచుకోవడానికి సంతోషిస్తున్నామని మెజెంటా మొబిలిటీ సిఇఒ మాక్సిస్ లూయిస్ పేర్కొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ప్రధాని నరేంద్ర మోడీ
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు అభినందనల వెల్లువ
- రాజకీయ, సినీ ప్రముఖుల ట్వీట్స్..

ప్రజాశక్తి -అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌ను నూతన కీర్తిశిఖరాలకు తీసుకెళ్లటానికి, రాష్ట్ర యువత ఆకాంక్షలను నెరవేర్చడానికి ఎన్‌డిఎ (తెలుగుదేశం, జనసేన, బిజెపి) ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. ఈ కార్యక్రమాన్ని 'వెరీ స్పెషల్'గా అభివర్ణించారు. భారీ బహిరంగ సభలో ప్రసంగించనప్పటికీ, ప్రమాణ స్వీకారం ముగిసిన అనంతరం ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. ముఖ్యమంత్రి అయిన సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు గారికి, మంత్రులుగా ప్రమాణం చేసిన వారందరికీ కూడా అభినందనలు' అని ట్వీట్ చేశారు. కాగా ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ.. ముఖ్య మంత్రి చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియశారు. ప్రధాని మోడీని సిఎం చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

ఎపి అన్ని రంగాల్లో దూసుకుపోతుంది

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ఎన్‌డిఎ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న చంద్రబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే మంత్రిగా ప్రమాణం చేస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు కూడా ఆయన అభినందనలు తెలియజేశారు. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా చంద్రబాబు, పవన్‌కల్యాణ్, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి అభినందనలు తెలియజేశారు. 'ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తూ ఎన్‌డిఎ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని విశ్వసిస్తున్నాను' అని ఆయన ట్వీట్ చేశారు. అలాగే కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మై, కేంద్ర మంత్రి కుమారస్వామి, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రవిశంకర్ ప్రసాద్, తమిళనాడు బిజెపి అధ్యక్షులు కె అన్నమలై, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర, హీరోలు నారా రోహిత్, సాయిధరమ్ తేజ్, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సిఎం చంద్రబాబుకు ఎక్స్ ద్వారా అభినందనలు తెలియజేశారు.

CHANGE OF NAME

VARREY SIMHADRI VENKATA CHALAPATHI RAO, Resident of D.No. 1-6-4, Westren Street, Gandhi Maidanam, Eluru Corporation , Eluru District, A.P-534001, 9440302151. Passport No: J3953214. I have changed my name from VARREY SEMHADRI VENKATA CHALAPATHI RAO (Old name) To VARREY **SIMHADRI VENKATA CHALAPATHI RAO** (New name) for all practical purposes .

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 100/2016

Between:
1. Pedamallu Avinash
2. Pedamallu Viswanadha Arun
3. Pedamallu Kanyaka Alekya

...Plaintiffs

AND

Pedamallu Ranganayaka Murthy and Others ***...Defendants***

5. Godavari Vijayalakshmi, wife of late Veera Venkata Satyanarayana Murthy, Hindu, aged 72 years, Flat No. F1, A-Block, Rama Residency, Syamala Nagar, Rajamahendravaram (Son)
6. Godavari Satya Venkata Phani Bhushan, Son of late Veera Venkata Satyanarayana Murthy, Hindu, aged 51 years, Flat No. F1, A-Block, Rama Residency, Syamala Nagar, Rajamahendravaram (Son)
7. Godavari Chitti Venkata Satya Mani Bhushan, Son of late Veera Venkata Satyanarayana Murthy, Hindu, aged 48 years, Flat No. F1, A-Block, Rama Residency, Syamala Nagar, Rajamahendravaram (Son)
8. Gudigantla Vidya Shankari, W/o. Sridhar, Hindu, aged 46 years, D.No. 16-35-1/2, NGO Colony, Tanuku 534211 (Daughter)
9. Kundeti Visalakshi, W/o. Venkata Raghava Raju, Hindu, aged 44 years, Flat No. 101, Vadrevu Dimonds, Opposite KIFI Hospital, Meduri vari Street, Danavaipeta, Rajamahendravaram (Daughter)

...5, 6, 7, 8, 9 Defendants

పై నెంబరు దావాలో 5, 6, 7, 8, 9 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 18-6-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బి.ఎస్.శ్రీనివాస్
వృతి.బి

రాజమండ్రి
08-6-2024 అడ్వకేట్స్, రాజమండ్రి

3 జిల్లాలకు కేంద్ర, రాష్ట్ర మంత్రి పదవులు

శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, గుంటూరులకు చోటు

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలోని మూడు జిల్లాలకు కేంద్ర, రాష్ట్ర మంత్రి పదవులు దక్కాయి. వీటిలో శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాలు ఉన్నాయి. గుంటూరు జిల్లాకు ఏకంగా మూడు మంత్రి పదవులు వచ్చాయి. గుంటూరు నుంచి టిడిపి తరపున ఎంపిగా గెలుపొందిన పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిగా రెండు రోజుల క్రితం ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం ఏర్పాటైన రాష్ట్ర మంత్రి వర్గంలో మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ (టిడిపి), తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్ (జనసేన)లకు చోటు లభించింది. తాజా ఎన్నికల్లో మంగళగిరి నుంచి 91 వేలకుపైగా ఆధిక్యతతో గెలిచిన నారా లోకేష్ రెండోసారి మంత్రి అయ్యారు.

శ్రీకాకుళం నుంచి బాబాయ్, అబ్బాయ్ ఇద్దరూ మంత్రులే...

శ్రీకాకుళం జిల్లాలో ఒకే కుటుంబం నుంచి ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. కీర్తిశేషులు కింజరాపు ఎర్రన్నాయుడు కుమారుడు రామ్మోహన్‌నాయుడుకు కేంద్రంలో కొత్తగా ఏర్పడిన ఎన్‌డిఎ ప్రభుత్వంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా కేబినెట్ హోదా దక్కింది. ఎర్రన్నాయుడు మరణం తర్వాత ఆయన వారసునిగా 2012లో రాజకీయాల్లోకి ఆరంగ్రేటం చేసిన రామ్మోహన్‌నాయుడు తొలిసారి టిడిపి నుంచి 2014లో శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి ఎంపిగా గెలుపొందారు. ఆ తర్వాత 2019లోనూ, తాజా ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించారు. ఎర్రన్నాయుడు సోదరుడు కింజరాపు అచ్చెన్నాయుడు కొత్తగా కొలువుదీరిన చంద్రబాబు మంత్రివర్గంలో మరోసారి మంత్రి అయ్యారు. ఆయన టెక్కలి నియోజకవర్గం నుంచి టిడిపి తరపున 2014 నుంచి వరుసగా మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించారు. 2014లో అప్పటి చంద్రబాబు మంత్రివర్గంలో తొలుత కార్మిక శాఖ, ఆ తర్వాత రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం ఎంపిగా బిజెపి తరపున గెలుపొందిన భూపతిరాజు శ్రీనివాసవర్మ కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర మంత్రివర్గంలో టిడిపికి చెందిన పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చోటు దక్కించుకున్నారు. ఆయన 2014 ఎన్నికల్లో తొలిసారి టిడిపి తరపున పాలకొల్లు నుంచి గెలుపొందారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లోనూ, తాజా ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించారు.

పాడేరు ఘాట్ రోడ్డులో ఘోర ప్రమాదం

- వ్యాన్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం
- 9 మందికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరుకు 20 కిలోమీటర్ల దూరంలోని ఘాట్ రోడ్డులో మలకపొలం జంక్షన్ సమీపంలో బుధవారం సాయంత్రం వ్యాన్ బోల్తా పడి ముగ్గురు దుర్మరణం చెందారు. తొమ్మిది మందికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం... పెదబయలు మండల కేంద్రంలో మోదకొండమ్మ పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలకు అనకాపల్లి జిల్లా అచ్యుతాపురానికి చెందిన ఎస్ఎస్‌వి సౌండ్స్ నుంచి డిజె సౌండ్ సిస్టం, స్టేజ్ సామగ్రిని తీసుకెళ్లారు. తిరుగు ప్రయాణంలో బుధవారం వాటిని తీసుకొస్తుండగా వ్యాన్ అదుపు తప్పి ఘాట్ రోడ్డు సైడ్ వాల్ వద్ద బోల్తా పడింది. అందులోని 12 మంది ప్రయాణికులు స్టేజీ సామగ్రితో సహా తుళ్లి లోయలోకి పడిపోయారు. ఈ ఘటనలో అశోక్ (22) లక్ష్మణ్ (20) హరీష్ (23) మృతి చెందారు. సేనాపతి గణేష్, కంకిపూడి పవన్, భీముని రవి, మోహన్, నితిన్, పేయ్యల భారతి, లంక శ్రీను, చందక రాజు, రోహిత్ కుమార్, సునీత, సూర్య దీక్షిత తీవ్రంగా గాయపడ్డారు. వీరు పాడేరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతులు, క్షతగాత్రులు అనకాపల్లి జిల్లా అచ్యుతాపురానికి చెందినవారే. పాడేరు సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ విజయ సునీత సందర్శించి క్షతగాత్రులకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

ఎపి అభివృద్ధికి కృషి

- కేంద్ర ఆహారశుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని లోక్ జనశక్తి (రామ్ విలాస్) పార్టీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ తెలిపారు. చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన ఆయన మంగళగిరిలోని లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తన తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్‌కు మంచి అనుబంధం ఉందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

నెం.04 & 05/2023-24 తేది:7.6.2024

పని పేరు: తోటవెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకము-తూర్పుగోదావరి జిల్లా-నరసాపురం గ్రామం-కోరుకొండ మండలం పుష్కర ప్రధాన కాలువ కి.మీ 20.000 & కి.మీ 25.000 వద్ద గల రెండవ స్టేజ్ నరసాపురం & కలవచర్ల ఎత్తిపోతల పథకమునకు 2024-25 వార్షిక నిర్వహణ నిర్వర్తించుట గురించి.
2 పనుల విలువ: రూ.53,03,490/-. టెండర్లు స్వీకరించుటకు ఆఖరి తేది: 24.06.2024, మ.3గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in లో చూడగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఐ.పి.యల్.యం.సి.డివిజను నెం.01, రాజమహేంద్రవరం (ధవళేశ్వరం)

DIPR No: 13526/CL/ADVT/1/1/2021-22

ICICI Home Finance

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (తూర్పు), ముంబయి-400059, ఇండియా.
బ్రాంచి ఆఫీసు: 2వ అంతస్తు యొక్క పార్ట్-ఎ, ఎంబజి, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టియు ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072.
(రూల్ 8(6)కు నియమాలను చూడండి)

స్థిరాస్తుల అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఇందు దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/లాడ్జ్‌చేయబడినది, దానిని ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది. మరియు దానిని ఇందు దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

| క్ర. సం | రుణగ్